దుర్గానగర్ చౌరస్తాలో ఒకే నంబర్‌తో పట్టుబడ్డ రెండు ఆటోలు

ఒకే నంబర్‌తో రెండు ఆటోలు

సీజ్ చేసిన పోలీసులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 26: ఒకే నంబర్‌తో ఉన్న రెండు ఆటోలను గుర్తించిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ స్వామి, ఇతర సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తున్నాడు. ఆ సమయంలో టీఎస్15యూఎఫ్ 1543 నంబర్‌తో ఉన్న రెండు ఆటోలు కనిపించాయి. వెంటనే ఆ రెండు ఆటోలను ఆపి వివరాలను సేకరించారు. అందులో ఒకటి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ ఆటో కాగా.. మరొకటి డమ్మి నంబర్ ప్లేట్‌గా గుర్తించారు. అక్రమంగా ఒకే రిజిస్ట్రేషన్ నంబర్‌తో రెండు ఆటోలను నడిపిస్తున్నట్లు గుర్తించారు. రెండు ఆటోలను సీజ్ చేసిన పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

ఉరేసుకొని ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 26: మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో సోమవారం ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ కథనం ప్రకారం.. పద్మశాలిపురం ప్రాంతానికి చెందిన వి.గోపాల్ కుటుంబం గత పదేండ్లుగా అక్కడే నివసిస్తున్నారు. గోపాల్‌కు భార్యా, ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు ఆంజనేయులు (26) డ్రైవర్. ఏడాదిన్నర కిందట అతడికి వివాహమైంది. వారం రోజుల కిందట అతడికి బాబు పుట్టి చనిపోయాడు. అప్పటి నుంచి అతడు తీవ్ర మనస్తాపానికి గురై బాధపడుతున్నాడు. ఈ విషయంలో కుటుంబ సభ్యులు అతడిని ఎంతగానో ఓదార్చారు. ఇదిలా ఉండగా.. సోమవారం తెల్లవారుజాము 2 గంటల వరకు కూడా అతడిని సముదాయించారు. అనంతరం కుటుంబ సభ్యులంతా నిద్రపోయారు. ఈ సమయంలో ఆంజనేయులు తన రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత సేవకు.. వెలకట్టారు!

రూ.86.64 లక్షలు కాజేసేందుకు కాంగ్రెస్ నాయకుల పన్నాగం

2022లో నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చిన శ్రీ గణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీ

ఆ సేవకు నేడు రూ.86,64,800 నిధులు మంజూరు

తీర్మానం చేసిన బడంగ్‌పేట కౌన్సిల్

'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టు కాంగ్రెస్ నాయకుల తీరు ఉంది. ప్రజా ప్రయోజనాలకు కేటాయించాల్సిన నిధులను గోల్‌మాల్ చేసి.. జేబులు నింపుకోవడానికి రెడీ అయ్యారు. అందులో భాగంగా ఉచిత సేవను కూడా వదలలేదు. గతంలో నిరుద్యోగులకు మూడు నెలలు ఉచితంగా కోచింగ్ ఇచ్చిన ఓ ఇనిస్టిట్యూట్ పేరుతో ఏకంగా రూ.86.64 లక్షలను కాజేసేందుకు పథకం రచించారు. దీనికి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ఈ నెల 16న జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు ఈ తీర్మానం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. గుట్టుగా ఈ నిధులను నొక్కెయ్యాలని చూసిన కాంగ్రెస్ నాయకుల వ్యవహారాన్ని 'నమస్తే తెలంగాణ' బట్టబయలు చేసింది. కేసీఆర్ సర్కార్‌లో నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడానికి ఆనాటి ఎమ్మెల్యేలు, మంత్రులు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ముందుకొచ్చారు. ఇందుకు సంబంధించిన ఖర్చులను సైతం వారే భరించారు. ఈ హామీతో బడంగ్‌పేటలో 'శ్రీ గణేశ్ బిగ్ టైమ్స్' అకాడమీ ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్టు ముందుకొచ్చింది. ఈ మేరకు పేపర్ ప్రకటన కూడా ఇచ్చారు. అందులో భాగంగా జిల్లా గ్రంథాలయ కేంద్రంలో మూడు నెలలు ఉచితంగా కోచింగ్ కూడా అందించింది. ఇక్కడి వరకు బాగానే ఉంది.. అదే ఉచిత కోచింగ్ సేవకు ఇప్పుడు బడంగ్‌పేట కాంగ్రెస్ నాయకులు రూ. 86 లక్షలు వెలకట్టి నిధులను దారి తప్పించడానికి పూనుకోవడం విశేషం.

- బడంగ్‌పేట, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ)

ఓనర్‌కు తెలియకుండానే..!

శ్రీ గణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీ ఫౌండర్ శివ శంకర్‌కు కూడా తెలియకుండానే రూ.86.64 లక్షలు నొక్కేందుకు కౌన్సిల్ తీర్మానం చేయడం విశేషం. ఆ మూడు నెలల ఉచిత కోచింగ్‌కు 40 నుంచి 50 మంది నిరుద్యోగులు హాజరైనట్టు జిల్లా గ్రంథాలయంలో నమోదైంది. వీరి కోసం నలుగురు ఫ్యాకల్టీలు పనిచేశారు. ఇందుకు వారికి నెలకు రూ.15 నుంచి 20వేలు అనుకున్నా.. రూ. 2లక్షలు దాటదు. గతంలో 200 కుర్చీలను సైతం అకాడమీకి ఇచ్చినట్టు రికార్డులు ఉన్నాయి. మిగిలిన ఖర్చులు ఏమైనా ఉంటే మరో రూ.3 లక్షలు వేసుకున్నా.. రూ. 6 లక్షలకు మించదు. ఈ ఉచిత కోచింగ్ ఆరు నెలలు అనుకున్నా.. రూ.12 లక్షలకు మించదు. ఈ ఖర్చులకు సైతం అప్పట్లో ప్రజా ప్రతినిధులే సాయం అందించినట్టు కొంతమంది కార్పొరేటర్లు చెబుతున్నారు. ఇప్పుడు ఈ ఉచిత కోచింగ్‌ను బూచిగా చూపి శ్రీ గణేశ్ అకాడమీకి బడంగ్‌పేట కార్పొరేషన్ నిధులను కేటాయించడం ఏమిటని విమర్శలు వస్తున్నాయి.

కౌన్సిల్ తీర్మానం ఇలా..!

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ నెల 16న నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో.. ''జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిరుద్యోగ పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించేందుకు ప్యాకేజీ పద్ధతి ద్వారా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో నియమించుకున్న అనుభవజ్ఞులైన శ్రీగణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీకి బిల్లు మొత్తం రూ.86,84,800 చెల్లించుటకు, గౌరవ మేయర్ గారు తీసుకున్న ముందస్తు అనుమతిని ధ్రువీకరించుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఆమోద నిమిత్తం సమర్పించడమైనది..'' అని ఎజెండాలోని 18వ అంశంలో పొందుపర్చారు.

ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు: శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశంలో శ్రీగణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీకి లక్షల్లో నిధులు కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశాను. కౌన్సిల్ సభ్యులు ఎవరూ పట్టించు కోవడంలేదు. రెండేండ్ల కిందట ప్రభుత్వం ఉచిత కోచింగ్ ఇస్తే మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎందుకు నిధులు కేటాయించాలని తాను వాదించాను. ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడంపై అనేక అనుమానాలు ఉన్నాయి. మూడు నెలల కోచింగ్‌కు ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు కేటాయించడం ఎంత వరకు సమంజసం. ముమ్మాటికి ఇది నిధుల దుర్వినియోగమే. కౌన్సిల్‌లో ప్రస్తావన చేస్తే ఏదో కాకిలెక్కలు చెబుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.



GOVERNMENT OF TELANGANA
BADANGPET MUNICIPAL CORPORATION
FREE COACHING PROGRAMME
SRI GANESH BIG TIMES ACADEMY
APPLICATION FORM FOR REGISTRATION OF ADMISSION
1. Full Name of the Candidate (In BLOCK LETTERS)
2. Father's / Husband's/Guardian's Name
3. Date of Birth & Age
4. Gender (Male / Female)
5. Educational Qualification
6. Residential complete Address
7. Religion - Category -Caste
8. Coaching for the Course required
9. Email Address
10. Contact No.
11. Aadhaar No.
12. Marital Status
13. Other information if, any
14. Signature of the Candidate
FOR OFFICE USE ONLY :
15. Demo Class Attended — YES / NO
16. Marks Secured in Entrance Exam
17. Admission
18. Batch
19. Any other information
Authorised Signatory
For any details Contact : 8555056830, 9440212551 & 8978992775

శ్రీ గణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీ గతంలో ఉచిత కోచింగ్ పేరుతో విద్యార్థులకు ఇచ్చిన ఫారం

అకాడమీకి నిధులు కేటాయించినట్లు సమాచారం లేదు: శివ శంకర్ నిర్వాహకుడు

శ్రీగణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీకి నిధులు కేటాయిస్తున్నట్లు తనకు ఎవరూ సమాచారమివ్వలేదు. గతంలో కోచింగ్‌కు అయిన నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. గతంలో ఉన్న కమిషనర్లు ఎవరూ పట్టించు కోలేదు. ఉచిత కోచింగ్ ఇచ్చావు కదా.. మరి డబ్బులు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికీ ముగ్గురు కమిషనర్లు మారారు. ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఎంత ఇస్తారో కూడా తెలియదు. ప్రాసెస్ చేస్తామన్నారు.

పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసిన జవహర్‌నగర్ పోలీసులు

అరుంధతినగర్‌లో పేకాట స్థావరంపై దాడి

12మంది అరెస్ట్, సెల్‌ఫోన్లు, రూ.1.90,600 స్వాధీనం

జవహర్‌నగర్, ఆగస్టు 26: అరుంధతినగర్‌లోని పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. జవహర్‌నగర్ పీఎస్ ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం.. అరుంధతినగర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్‌వోటీ, జవహర్‌నగర్ పోలీసులు కలిసి దాడిచేశారు. 12మందిని అరెస్ట్ చేసి, సెల్‌ఫోన్లు, రూ. 1,90,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుళ్లు నవీన్‌రెడ్డి, ముత్యాల శివకుమార్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు శ్రీకాంత్, వక్కంటి శ్రీనివాస్‌రావు, కిందరి మల్లేశ్, ఎండీ ఇమ్రాన్, ఎండీ కాశీం, పెద్దాపురి రాజు, చిలుకల మణికంఠ, ఇల్లురి వెంగళ్‌రెడ్డి, వంగరి బాబును అదుపులోకి తీసుకొని జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ విఫలమై.. కానిస్టేబుల్ ఆత్మహత్య

పవన్‌కుమార్ (ఫైల్)

మల్కాజిగిరి, ఆగస్టు 26: ప్రేమ విఫలమై ఆర్‌పీఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మౌలాలి ఆర్‌పీఎస్‌ఎఫ్‌లో పవన్‌కుమార్ 2015 నుంచి కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం (23వ తేదీ) ఉదయం ఆరు గంటలకు బెటాలియన్ పీటీకి పవన్‌కుమార్ హాజరుకాలేదు. అతడి కోసం అధికారులు గాలించారు. అడ్మినిస్ట్రేటివ్ భవనం వద్ద అతడిని విగత జీవిగా గుర్తించారు. మెడకు కేబుల్ వైర్‌తో ఉరి వేసుకున్నట్లు గుర్తించారు. అతడి జేబులో లభించిన ఉత్తరంలో.. 'ప్రేమ విఫలమై ఆత్యహత్య చేసుకున్నట్లు'.. గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

విద్యార్థి ఆత్మహత్య

మల్కాజిగిరి, ఆగస్టు 26: విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మారుతీనగర్‌కు చెందిన రాజేందర్ లారీ డ్రైవర్. అతడికి భార్య లలిత, ఇద్దరు కుమారులున్నారు. కొన్ని రోజుల కిందట భార్య లలితతో పాటు పెద్ద కుమారుడు నవీన్ ఊరెళ్లారు. ఇంట్లో తండ్రితో పాటు డిగ్రీ చదువుతున్న చిన్న కుమారుడు తరుణ్ (20) ఉన్నాడు. ఆదివారం ఉదయం రాజేందర్ డ్యూటీకి వెళ్లాడు. తిరిగి రాత్రి ఎనిమిది గంటల సమయంలో తండ్రి ఇంటికి వచ్చి తలుపులు తీయమని ఎన్నిసార్లు కొట్టినా.. లోపలి నుంచి అలికిడి లేదు. దీంతో స్థానికుల సహాయంతో ఇంటి తలుపులు తెరిచి చూడగా.. తరుణ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉన్నది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

ఓయూలో స్టేట్ లిబరేషన్ క్రికెట్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ విమోచన దినోత్సవం (సెప్టెంబర్ 17) పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 6 నుంచి స్టేట్ లిబరేషన్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నారు. ఇందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (సీఏటీ) మద్దతునిస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు బీటెక్ తేజ పేర్కొన్నాడు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులందరూ ఇందులో భాగమవుతున్నట్లు ఆయన తెలిపాడు. దాదాపు 100 జట్లు పోటీ పడే అవకాశమున్న ఈ టోర్నీలో ఒక్కో జట్టుకు ఎంట్రీ ఫీజును రూ.1,500లుగా నిర్ణయించారు. విజేతకు రూ.25 వేలు, రన్నరప్‌కు రూ.10 వేల చొప్పున నగదు బహుమతి అందజేయనున్నారు. టోర్నీలో పోటీపడాలనుకునే వారు ఈ నెల 30లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు 8886489896, 6281850768 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని.. గాయాలు

ఖైరతాబాద్, ఆగస్టు 26: అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకున్నాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని ఓ వ్యక్తి కొంత కాలంగా బంజారాహిల్స్‌లోని ముఫకంజా కళాశాల వద్ద తిరుగుతున్నాడు. సోమవారం అక్కడే ఐసీఐసీఐ బ్యాంకు వద్ద ఉన్న ఓ ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి దానిని పట్టుకున్నాడు. దీంతో తీవ్రమైన కాలిన గాయాలతో కిందపడిపోయాడు. స్థానికులు సమాచారమివ్వగా, ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు మహారాష్ట్ర నుంచి వచ్చాడని, మతిస్థిమితం సరిగా లేదని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలకృష్ణారెడ్డితో మాట్లాడుతున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

జిట్టా బాలకృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 26: అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డిని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులతో కలిసి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డికి అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని, జిట్టా త్వరలో కోలుకుంటారని తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ కుమార్, బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, నోముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రేటర్‌లో పలు చోట్ల వర్షం

రాగల మరో రెండు రోజులు వర్ష సూచన

సిటీబ్యూరో, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి జల్లులు కురిశాయి. లంగర్‌హౌస్, గాజులరామారం, ఆసిఫ్‌నగర్, విజయనగర్ కాలనీ, జీడిమెట్ల, కార్వాన్ తదితర ప్రాంతాల్లో జల్లులు పడ్డాయి. ఆవర్తనం కొనసాగుతుండటంతో రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. నగరంలో ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.0 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.8 డిగ్రీలు, గాలిలో తేమ 74 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. అడ్డదిడ్డంగా వాహనాలు రావడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ప్రజలు ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించరని, ప్రతిరోజూ ఈ చౌరస్తాలో ఇదే పరిస్థితి ఉంటుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేక పట్టుచీర.. ఆవిష్కరించిన మంగళగౌరి గ్రాండియర్

సిటీబ్యూరో, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని జూబ్లీహిల్స్ మంగళగౌరి గ్రాండియర్ సంస్థ చైర్మన్ కృష్ణమూర్తి ప్రత్యేక పట్టుచీరను ఆవిష్కరించారు. స్వచ్ఛమైన, నాణ్యమైన కంచి అరణి పట్టుతో తయారు చేసిన ఈ పట్టు చీరతో రాధాకృష్ణుల ప్రతిమలను నేయడం దీని ప్రత్యేకత. ఈ చీరను నలుగురు కార్మికులు నెలరోజుల పాటు శ్రమించి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

FARM HOUSE FOR SALE

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

WANTED

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804. NT-339549

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

LOST

★I, GIRIGALLA SRINIVAS, S/o. Girigalla John, R/o. Plot No. 112, Madhavi Nagar, Hydershah Kote (V), Bandlaguda Jagir, Gandipet (M), Hyd., have Lost My Original Sale Deed Doct. No: 8883/2022 missing from My Residence. If anyone found, pls. Cont: 9642625353. NT-332637

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

రంగారెడ్డినగర్ : 9182777805 | మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | ఉప్పల్, తార్నాక : 9182777806 | అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126 | B.N.రెడ్డి నగర్, పంజాగుట్ట : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205